క్లుప్తంగా

జగనన్నను ఆశీర్వదించండి



పార్టీ శ్రేణులతో కలిసి పర్యటించిన వైఎస్సార్‌సీపీ యువనేత మెట్టు విశ్వనాథరెడ్డి

రాయదుర్గంటౌన్: వచ్చే ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిగా మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ యువనేత మెట్టు విశ్వనాథరెడ్డి కోరారు. డి.హీరేహాళ్ మండలం కల్యం, హులికల్లు గ్రామాల్లో బుధవారం ఆయన 'ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ' కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ మోసపూరిత హామీలు నమ్మకుండా మాట తప్పకుండా హామీలు నెరవేర్చి ప్రతి అడుగులో మంచి చేస్తున్న జగనన్నకు అండగా నిలవాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వన్నూరుస్వామి, మార్కెట్ యార్డు చైర్మన్ భోజరాజునాయక్, ఎంపీటీసీ కల్యం సురేష్, శ్రీనివాసులు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా రఘు బాధ్యతలు

రాయదుర్గం రూరల్: రాయదుర్గం డిప్యూటీ తహసీల్దార్‌గా సిద్దలాపురం రఘు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గుమ్మఘట్ట నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. రాయదుర్గం డీటీగా పనిచేసిన సురేష్‌బాబు బదిలీపై గుమ్మఘట్టకు వెళ్లారు.

జనరంజక పాలనకు పట్టం కడదాం

- నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి



జగన్ ప్రభుత్వంలో జరిగిన మేలును వివరిస్తున్న సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గంటౌన్: వైఎస్సార్‌సీపీ అందించే జనరంజక పాలనకు మరోసారి పట్టం కడదామని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మేనిఫెస్టోలోని హామీలు 99 శాతం అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బుధవారం రాయదుర్గం పట్టణంలోని 3, 4, 5 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్‌చైర్మన్ వలిబాషా, కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, వార్డు ఇన్‌చార్జ్ సిద్దప్ప, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, పార్టీ శ్రేణులతో కలిసి మెట్టు గోవిందరెడ్డి 'ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ' నిర్వహించారు. ప్రజాసేవే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీల దోపిడీ, ప్రతి పనికీ లంచాలతో జలగల్లా పీల్చుకు తిన్న రోజులు ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. హామీలు ఇచ్చి నెరవేర్చకుండా ప్రజలను వంచించే చంద్రబాబుకు ఈ ఎన్నికలే చివరివి అవుతాయన్నారు. ఎంతమందితో జతకట్టినా టీడీపీకి పరాభవం తప్పదని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్ రెడ్డిని సీఎం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు పొరాళ్ల శివకుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు శ్రీనివాసయాదవ్, కౌన్సిలర్లు పైతోట సంజీవప్ప, ఫక్రుద్దీన్, షబ్బీర్, ఐనాపురం మంజునాథ, బండి అజయ్, డిష్ గోవిందు, చన్నవీర, కో ఆప్షన్ సభ్యుడు నజీర్, మాజీ కౌన్సిలర్ రఘురాం, వసంతరాజులు, వార్డు ఇన్‌చార్జ్‌లు సిద్దప్ప, నిజాముద్దీన్, బషీర్ అహ్మద్, భీమనపల్లి దివాకర్, పలువురి రాము, రఫీక్, కొలిమి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ఒకటో వార్డులో నరసింహులుకు రూ.1.10 లక్షలు, 9వ వార్డులో ప్రహ్లాదరావు కుటుంబానికి రూ.2.70 లక్షలు చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పంపిణీ చేశారు. బాధితుల ఇళ్ల వద్దకే వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ శివప్ప, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, భీమనపల్లి దివాకర్, నాయకులు పాల్గొన్నారు.



బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

జగనన్న లే అవుట్ సిద్ధం

కూడేరు: అర్హులైన పేదలకు ఇంటి పట్టాలిచ్చేందుకు కూడేరులోని సంగమేశ్వర స్వామి ఆలయ సమీపంలో సర్వే నంబర్ 535లో జగనన్న లే అవుట్‌ను సిద్ధం చేస్తున్నట్లు ఎంపీపీ నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం జగనన్న లే అవుట్‌లో జేసీబీతో చదును చేయించి, రోడ్లు ఏర్పాటు చేయించారు. త్వరలోనే ప్లాట్లు ఏర్పాటు పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇప్పేరు ఎంపీటీసీ సభ్యుడు రమేష్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రా రెడ్డి, నేతలు శివరావు, రామాంజనేయులు, ఎర్ర నాగప్ప తదితరులు పాల్గొన్నారు.



జేసీబీతో పనులు చేయిస్తున్న ఎంపీపీ

ప్రజారోగ్యానికి భద్రత

కూడేరు: వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల వద్దకే నిపుణులను పంపి మెరుగైన వైద్య సేవలందించి ప్రజారోగ్యానికి భద్రత కల్పిస్తున్నారని ఎంపీపీ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. కూడేరు సచివాలయం–2లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కడదరకుంట, కూడేరుకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

ఎల్లో బ్యాచ్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి



ఎన్నికల ప్రచార సామగ్రిని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు అందిస్తున్న ఎంపీ తలారి రంగయ్య

- 'మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం' కార్యక్రమంలో ఎంపీ రంగయ్య

కంబదూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగినంత అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు చరిత్రలో ఏ ప్రభుత్వమూ చేయలేదు. రానున్న ఎన్నికల సమరంలో మళ్లీ వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఎంపీ, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార గోడన్‌లో మండలస్థాయి వైఎస్సార్‌సీపీ బూత్ కమిటీ సభ్యులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, ముఖ్యమైన పార్టీ శ్రేణులతో మేము సిద్ధం - మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రంగయ్య మాట్లాడుతూ కుల,మత, పార్టీలకు అతీతంగా అత్యంత పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగనేనని కొనియాడారు. జగనన్న అమలు చేస్తున్న పథకాలు ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటుంటే టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్, ఎల్లో మీడియా బురద చల్లడమే పనిగా పెట్టుకున్నాయన్నారు. ప్రభుత్వం చేసిన మంచిని చూసి ఓట్లేసి మళ్లీ వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పికొడుతూ మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, జెడ్పీటీసీ గుద్దెళ్ళ నాగరాజు, బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్ పాల్గొన్నారు.

కుందుర్పి: జగనన్నతోనే రాష్ట్రం అన్ని విధాలా ఆర్థికంగా పురోగతి సాధిస్తోందని ఎంపీ తలారి రంగయ్య, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదిర్శి బోయ తిప్పేస్వామి తెలిపారు. బుధవారం కుందుర్పి మండల తహసీల్దార్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన మండల వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, ఎంపీపీ నాగరాజు, సచివాలయ మండల కన్వీనర్ రాము, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని మహంతపురం, బెస్తరపల్లి తదితర పంచాయల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

నేడు ఎంపీ తలారి రంగయ్య రాక

బ్రహ్మసముద్రం: వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త , ఎంపీ తలారి రంగయ్య బ్రహ్మసముద్రం మండలానికి రానున్నారని ఎంపీపీ కంభం చంద్రశేఖరరెడ్డి తెలిపారు. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు మండల కేంద్రంలోని సర్పంచ్ డ్రిప్ ఫ్యాక్టరీలో నిర్వహించే వైఎస్సార్‌సీపీ ముఖ్యనాయకులు ,బూత్ కన్వీనర్లు గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో ఆయన సమావేశమవుతారన్నారు.